
అనతి కాలంలోనే
ప్రజల మన్ననలు చూరగొన్న
వన్ నేషన్ దినపత్రికను
చదవండి... చదివించండి....



# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 298 ఎడిటర్: కె.యువరాజ్ శనివారం 8-8-2026 పేజీలు: 4 వెల: రూ.3/-



వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు





## రాబడి పెరగాలి.. వ్యాపారం సాగాలి

**- అన్ని శాఖల సమన్వయంతో జీఎస్టీ పెంచాలి**
**- ఏఐతో పని సులభతరం చేస్తాం: సీఎం రేవంత్ - ఆర్థికవేత్త అరవింద్ సుబ్రమణియన్‌తో భేటీ - సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర ఉన్నతాధికారులు**

హైదరాబాద్, ఆగస్టు 7 (వన్‌నేషన్): పన్ను వసూళ్లలో టెక్నాలజీ వాడుకోవడమంటే వ్యాపారులను వేధించడం కాదని, రాష్ట్ర ఖజానాకు రాబడిని పెంచుకుంటూనే సులభతర వాణిజ్యాన్ని మెరుగుపరచాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఏఐ ఆధారిత వ్యవస్థల అమలులో వ్యాపారాలకు ఎలాంటి ఆటంకాలు, ఇబ్బందులు కలగకుండా చూడాలని చెప్పారు. తెలంగాణ ఆర్థిక వ్యవస్థ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో రాష్ట్రంలో జీఎస్టీ ఆదాయం పెంచేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగించే విషయమై శుక్రవారం ఆయన ప్రముఖ ఆర్థికవేత్త అరవింద్ సుబ్రమణియన్, రాష్ట్ర ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచడంలో ప్రణాళికబద్ధంగా ముందుకు సాగడంపై చర్చించారు. ముఖ్యంగా జీఎస్టీ, ఎక్సైజ్ శాఖల్లో చేపట్టాల్సిన సంస్కరణలపై ముఖ్యమంత్రి లోతుగా చర్చించారు. జీఎస్టీ అధికారులకు ఏఐ ఆధారిత సమాచారంతో పనిని సులభతరం చేసే వ్యవస్థను తెస్తామని సీఎం

2లో




## నేతన్నకు నేనున్నా..

**- ఏటా 25 వేలు.. ఇప్పటికే ఉచిత విద్యుత్, పింఛన్ - 71,536 కుటుంబాల ఖాతాల్లో 179 కోట్లు జమ**

బాపట్ల, ఆగస్టు 7 (వన్‌నేషన్): ఆర్థిక కష్టాలున్నా సంక్షేమం, అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని, ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా రాష్ట్రం హితం కోరే విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రెండేళ్లలో రూ. 1,50,000 కోట్ల సంక్షేమం అందించామన్నారు. ఇంకా చేయాలని ఉందిగానీ ఖజానా ఖాళీగా ఉందని వ్యాఖ్యానించారు. బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గ పరిధిలోని కొత్తపేటలో శుక్రవారం జరిగిన 12వ జాతీయ చేనేత దినోత్సవంలో చంద్రబాబు పాల్గొన్నారు. నేతన్నల సేవలో... పథకానికి ఆ వేదికపై నుంచి శ్రీకారం చుట్టారు. రూ.25 వేల చొప్పున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 71,536 నేతన్నల కుటుంబాలకు రూ.179 కోట్లను సీఎం విడుదల చేశారు. అనంతరం ప్రజా వేదిక సభలో మాట్లాడారు. 1.27 లక్షల కుటుంబాలు చేనేతపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాయన్నారు. "చీరాల పేరు వింటేనే నేతన్నల నైపుణ్యం గుర్తుకు వస్తుంది. చీరాల, వెంకటగిరి, ధర్మవరం, ఉప్పాడ, మంగళగిరి, పొందూరు, పెడ న, శ్రీకాళహస్తి ఉత్పత్తులు విశిష్ట గుర్తిం పు పొందాయి" అని

3లో

## పాలిమర్ పరిశ్రమ దేశ తయారీ రంగానికి వెన్నెముక

**- ప్రత్యక్షంగా 50 లక్షల మందికి.. పరోక్షంగా కోటిమందికి ఉపాధి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**



హైదరాబాద్, ఆగస్టు 7 (వన్‌నేషన్): ప్లాస్టిక్స్, పాలిమర్ పారిశ్రామిక రంగం దేశ తయారీ రంగంలో అత్యంత కీలకమైందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. గృహనిర్మాణం, తాగునీటి సరఫరా, వ్యవసాయం, వైద్యరంగం, ఔషధ తయారీ, ఆటోమొబైల్, ఎలక్ట్రానిక్స్, ఆహార ప్రాసెసింగ్, మౌలిక సదుపాయాల రంగాలకు అవసరమైన ముడి పదార్థాలను ఈ రంగమే అందిస్తోందన్నారు. హైదరాబాద్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో శుక్రవారం నిర్వహించిన హిప్లెక్స్-2026 సదస్సులో ప్లాస్టిక్స్, పాలిమర్స్, ప్రాసెసింగ్ టెక్నాలజీ, యంత్రాల అంతర్జాతీయ ప్రదర్శనను మంత్రి ప్రారంభించి మాట్లాడారు. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న ఆర్థిక, భౌగోళిక రాజకీయ అనిశ్చితులను సవాళ్లుగా కాకుండా కొత్త అవకాశాలుగా మలుచుకోవాలని ఆయన పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. పాలిమర్ రంగం పరిశ్రమల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. దేశవ్యాప్తంగా ఈ రంగం పరిశ్రమల ద్వారా 50 లక్షల మందికి ప్రత్య క్షంగా, కోటికి పైగా మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తోందని, తెలంగాణలోనే సుమారు రెండు లక్షల మంది జీవనోపాధి ఈ రంగంపై ఆధారపడి ఉందని వివరించారు. త్వరలోనే రాష్ట్రంలో 'డిజిటల్ అసెంబ్లీ', 'డిజిటల్ కౌన్సిల్'ను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నామని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. పౌర సేవల్ని మరింత సమర్థంగా ప్రజల ముంగిటకే చేర్చేలా ఏఐ, బ్లాక్ చెయి న్ టెక్నాలజీ, డేటా అనలిటిక్స్, క్వాంటం కంప్యూటింగ్ లాంటి

3లో

## సమన్వయంతో 'అడవితల్లి బాట'

**- మొత్తం రూ.2078 కోట్లతో 2310 కి.మీ. రోడ్లు - అధికారులతో ఉప ముఖ్యమంత్రి పవన్ సమీక్ష**



అమరావతి, ఆగస్టు 7 (వన్‌నేషన్): నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా అడవితల్లిబాట పెండింగ్ పనులను పూర్తి చేయాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ అధికారులతో శుక్రవారం ఆయన సమీక్ష నిర్వహిస్తూ అడవితల్లిబాట పనుల పురోగతిపై చర్చించారు. అటవీ అనుమతుల ప్రక్రియలో జాప్యం లేకుండా ఆయా జిల్లా కలెక్టర్లు శాఖల మధ్య సమన్వయ బాధ్యత తీసుకుని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వర్షాల కారణంగా పనులకు ఆటంకాలు ఏర్పడిన ప్రాంతాలు మినహా మిగిలిన అన్ని ప్రాంతాల్లో పనులు నిరంతరాయంగా కొనసాగించాలని స్పష్టం చేశారు. డోలీ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్య సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అడవితల్లిబాట తొలి దశలో రూ.1005 కోట్ల అంచనా వ్యయంతో 1069 కి.మీ మేర రహదారులు అభివృద్ధికి శ్రీకారం చుట్టామన్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత విస్తరిస్తూ అడవితల్లిబాట 2.0ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ విస్తరణతో మొత్తం ప్రాజెక్టును రూ.2078 కోట్ల అంచనా వ్యయంతో 2310 కి.మీ మేర రహదారుల అభివృద్ధికి విస్తరించినట్లు తెలిపారు. ఇందులో ఇప్పటికే 905కి.మీ మేర రహదారుల నిర్మాణం పూర్తయిందని డిప్యూటీ సీఎం పవన్ తెలిపారు.


వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని



అనుకుంటున్నారా?
బాధ్యతయుతమైన జర్నలిజంలో
రాణించాలనుకుంటున్నారా?
అయితే రండి...



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.

9948222240

# ఇందిరమ్మ ఇళ్లలో అగ్రవర్ణ పేదలకు (ఈబీసీ) అన్యాయం

## ఈబీసీ సంక్షేమ సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 7 (వన్‌నేషన్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో అగ్రవర్ణ పేదలకు అన్యాయం జరుగుతోందని ఈబీసీ సంక్షేమ సంఘం కేంద్ర కమిటీ అధ్యక్షుడు వల్లపురెడ్డి రవీందర్ రెడ్డి ఆరోపించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలతో పాటు అగ్రవర్ణ పేదలు (ఈబీసీ) కూడా అర్హులేనని, వారికి కూడా సమాన అవకాశాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది అగ్రవర్ణ పేద కుటుంబాలు నివాస గృహాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, వారికి ఇంద్రమ్మ ఇళ్ల కేటాయింపులో తగిన ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించి అగ్రవర్ణ పేదలకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఇంద్రమ్మ ఇళ్ల పంపిణీలో ఈబీసీ వర్గానికి తగిన వాటా కల్పించాలని ఈబీసీ సంక్షేమ సంఘం విజ్ఞప్తి చేసింది.

# దుబ్బాక గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు



**యాదాద్రి జిల్లా : రామన్నపేట ఆగస్టు 7, (వన్ నేషన్) :** దుబ్బాక గ్రామం అంగన్ వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అలాగే గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో డ్రైడే, ఫ్రైడే ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ గట్టు నరసింహ మాట్లాడుతూ, శిశువుల ఆరోగ్యానికి తల్లిపాలు అత్యంత శ్రేష్ఠమైన ఆహారమని,ప్రతి తల్లి తన బిడ్డకు మొదటి 6 నెలల పాటు పూర్తిగా తల్లిపాలనే అందించాలని సూచించారు.తల్లిపాల వల్ల శిశువులకు రోగనిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగా ఎదుగుతారని వివరించారు.అనంతరం సర్పంచ్ గట్టు నరసింహ, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శితో కలిసి గ్రామంలోని పలు వీధులను పరిశీలించారు.ఈ సందర్భంగా నిల్వ నీరు ఉన్న ప్రాంతాలను గుర్తించి,దోమల వ్యాప్తిని నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు పాటించడం ద్వారా డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధులను నివారించవచ్చని గ్రామస్తులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ గుండాల రమేష్,పంచాయతీ కార్యదర్శి కవిత,ఆరోగ్య సూపర్వైజర్.గోపాల్,అంగన్ వాడి సిబ్బంది గట్టు సరళ,ఏఎన్ఎం గౌఫియా,ఆశా కార్యకర్తలు లక్ష్మి, లత,వినోద, మంగమ్మ, రజిత,గణేష్,గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, మహిళలు, తల్లులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నూతన కూకట్పల్లి సిఐ డి. స్వామి గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన

## కూకట్పల్లి జర్నలిస్టులు శాలువాతో సత్కరించిన

# కూకట్పల్లి టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య

**కూకట్‌పల్లి ప్రతినిధి, ఆగస్టు 7 (వన్‌నేషన్):** కూకట్పల్లి పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా డి. స్వామి గౌడ్ నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం, కూకట్పల్లి టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు ఎర్ర యాకయ్య ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు విద్యా వెంకట్, మేడ్చల్ జిల్లా కమిటీ సభ్యులు కొండల్ రెడ్డి, కూకట్పల్లి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి (జనరల్ సెక్రటరీ) నాగుల అంజిబాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగార్జున, కూకట్పల్లి కార్యవర్గ సభ్యులు సుజాత, నవీన్, సభ్యులు కోటేష్ ,శివ రామ్, పుట్టి నగేష్, ప్రహ్లాద్ కుమార్, ఈరన్న, తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గంధం రాములు తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ వద్దిరాజు సహచర పార్లమెంట్ సభ్యులతో కలిసి బ్యాడ్మింటన్ ఆడారు

**హైదరాబాద్, ఆగస్టు 7 (వన్‌నేషన్):** పార్లమెంటేరియన్స్ 6వ జాతీయ బాడ్మింటన్ ఛాంపియన్ షిప్ పోటీలు ఢిల్లీ కానిస్టిట్యూషన్ క్లబ్ ఇండియా ఆవరణలోని జిందాల్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరుగుతున్నాయి.బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర శుక్రవారం సాయంత్రం ఈ పోటీల్లో పాల్గొని తన తోటి ఎంపీలతో కలిసి ఉత్సాహంగా ఆడారు.గురువారం (6వతేదీ) ప్రారంభమైన ఈ పోటీలు ఈనెల 9వతేదీ ఆదివారం వరకు కొనసాగుతాయి.

# రాబడి పెరగాలి... వ్యాపారం సాగాలి

(1వ పేజీ తరువాయి)

చెప్పారు. ఈ క్రమంలో వ్యాపారాలకు ఎలాంటి ఆటంకాలు, ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.

రాష్ట్ర ఖజానాకు రాబడి పెంచుతూనే సులభతర వాణిజ్యం (ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్)ను మెరుగుపరిచేలా టెక్నాలజీ వినియోగం ఉంటుందని సుబ్రమణియన్ వివరించారు. భవన, నిర్మాణ సామగ్రి విషయంలో లీకేజీలను అరికట్టే విధంగా మున్సిపల్, రెరా, పంచాయతీరాజ్, విద్యుత్, ఆర్థిక, వాణిజ్య పన్నుల శాఖల మధ్య ఏఐ సాయంతో సమన్వయం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. భారీ భవనాలు, కాంట్రాక్టు పనులకు సంబంధించిన అనుమతులను దరఖాస్తు దశలోనే నిర్మాణ సామగ్రి అవసరాలను, దానికి అనుగుణంగా పన్నుల అంచనాల వివరాలను నమోదు చేయాలని స్పష్టం చేశారు. మీ–సేవ, ఆరోగ్యశ్రీ, సీఎంఆర్ఎఫ్ వివరాలను కూడా సమీకృతం చేస్తే పరిపాలనతో ఉపయోగపడుతుందని సీఎం అభిప్రాయపడ్డారు.

# ఉజ్వల్ రికవరీ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ ఘన ప్రారంభోత్సవం

**హైదరాబాద్, ఆగస్టు 7 (వన్‌నేషన్):** ఉజ్వల్ రికవరీ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ ఘనంగా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రి శ్రీ దానం నాగేందర్, హిమాయత్‌నగర్ జీహెచ్ఎంసీ కార్పొరేటర్ శ్రీ మహాలక్ష్మి రమణ గౌడ్, శ్రీ బషీర్ హుస్సేన్, పాస్టర్ సామ్ అబ్రహాం, పాస్టర్ కె. ఎం. రావు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభోత్సవాన్ని శోభాయమానం చేశారు.

ఈ సంస్థను సీనియర్ కన్సల్టెంట్ జనరల్ ఫిజీషియన్ డా. కె. ఎస్. మొయినుద్దీన్ మరియు సీనియర్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ డా. సురేష్ కుమార్ సమాజానికి అత్యుత్తమ రికవరీ మరియు పునరావాస సేవలను అందించాలనే మహత్తర లక్ష్యంతో స్థాపించారు.



ఈ సందర్భంగా మాట్లాడిన డా. కె. ఎస్. మొయినుద్దీన్ మాట్లాడుతూ, అనారోగ్యం లేదా దీర్ఘకాలిక వైద్య చికిత్స అనంతరం రోగులు తిరిగి సాధారణ




జీవితంలోకి రావడానికి రిహాబిలిటేషన్ సెంటర్ల పాత్ర ఎంతో కీలకమని వివరించారు. శారీరక, మానసిక మరియు సామాజిక పరంగా రోగులు సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందేందుకు ఇటువంటి కేంద్రాలు ఎంతో అవసరమని ఆయన తెలిపారు. ఉజ్వల్ రికవరీ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ ద్వారా నాణ్యమైన, కరుణతో కూడిన వైద్య సేవలను అందించేందుకు కట్టుబడి ఉన్నామని పేర్కొన్నారు. ముఖ్య అతిథులు ఈ కేంద్రం స్థాపన వెనుక ఉన్న సేవా దృక్పథాన్ని అభినందిస్తూ, సమాజానికి ఇది ఎంతో ఉపయోగకరంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వైద్యులు, ప్రజాప్రతినిధులు, సామాజిక ప్రముఖులు, శ్రేయోభిలాషులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తల్లిపాలు... శిశువు తొలి హక్కు

### -- ఆరోగ్యకర తెలంగాణకు బలమైన పునాది...

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ఘన ముగింపు... ఏడాది పొడవునా అవగాహన కొనసాగించాలని ప్రజల ఆకాంక్ష.

పుట్టిన శిశువుకు తల్లిపాలు ప్రకృతి ప్రసాదించిన తొలి అమృతం. శిశువు శారీరక, మానసిక ఎదుగుదలకు అవసరమైన పోషకాలు, వ్యాధి నిరోధక శక్తిని అందించే అత్యుత్తమ ఆహారం తల్లిపాలే. ప్రతి ఏడాది ఆగస్టు 1 నుంచి 7 వరకు నిర్వహించే ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు శుక్రవారంతో ఘనంగా ముగిశాయి. గత ఏడు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ప్రచార కార్యక్రమాలు, అవగాహన సదస్సులు, ఆరోగ్య శిబిరాలు ప్రజల్లో తల్లిపాల ప్రాముఖ్యతపై విశేష చైతన్యాన్ని కల్పించింది.

### ప్రభుత్వ ప్రచారంతో పెరిగిన అవగాహన...

తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య శాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించింది. ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో గర్భిణులు, బాలింతలకు ప్రత్యేక కౌన్సెలింగ్ అందించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ర్యాలీలు, అవగాహన సదస్సులు, పోస్టర్ ప్రదర్శనలు, ప్రమాణ స్వీకార కార్యక్రమాలు, ఇంటింటికీ ప్రచారం ద్వారా తల్లిపాలే శిశువుకు అమృతంతో సమానమని ప్రజలకు వివరించారు. ప్రధానంగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్లలో జిల్లా కలెక్టర్ల నేతృత్వంలో తల్లిపాల ఆవశ్యకతపై సంబంధిత వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు సూచనలు చేయడం జరిగింది.

### శిశువుకు తొలి గంటలోనే తల్లిపాలు...

వైద్య నిపుణుల సూచనల ప్రకారం శిశువు జన్మించిన తొలి గంటలోనే తల్లిపాలు పట్టించడం అత్యంత అవసరం. తొలి పాలు (కొలస్ట్రం)లో ఉండే యాంటీబాడీలు శిశువుకు సహజ రోగనిరోధక శక్తిని అందిస్తాయి. మొదటి ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే ఇవ్వాలని, అనంతరం అనుబంధ ఆహారంతో పాటు రెండు సంవత్సరాల వరకు తల్లిపాలను కొనసాగించాలని వైద్యులు సూచిస్తున్నారు.

### తల్లిపాల ప్రయోజనాలు ఎన్నో...

తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారం అందించడమే కాకుండా విరేచనాలు, న్యుమోనియా, శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లు వంటి వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయి. మెదడు అభివృద్ధి, జ్ఞాపకశక్తి పెరుగుదలకు తోడ్పడతాయి. తల్లులకు కూడా ప్రసవానంతరం త్వరగా కోలుకోవడం, రొమ్ము మరియు అండాశయ క్యాన్సర్ ప్రమాదం తగ్గడం వంటి అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.

### వైద్యుల సలహాలు...

తల్లిపాలు శిశువుకు అత్యంత సురక్షితమైన, పరిశుభ్రమైన, సంపూర్ణ ఆహారమని వైద్యులు పేర్కొంటున్నారు. తల్లులు సమతుల్య ఆహారం తీసుకోవడం, తగినంత విశ్రాంతి తీసుకోవడం, ఒత్తిడికి దూరంగా ఉండడం ద్వారా తల్లిపాల ఉత్పత్తి మెరుగుపడుతుందని సూచిస్తున్నారు. ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే వైద్యులను సంప్రదించాలని సలహా ఇస్తున్నారు.

### అవగాహన ఏడాది పొడవునా కొనసాగాలి...

ఈ ఏడాది వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన ప్రచార కార్యక్రమాలు ప్రజల్లో మంచి స్పందన పొందాయి. తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానమనే సందేశం విస్తృతంగా చేరింది. అయితే ఈ అవగాహన కార్యక్రమాలు కేవలం వారోత్సవాలకే పరిమితం కాకుండా ఏడాది పొడవునా నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని ప్రజలు, వైద్య నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ప్రతి గ్రామంలో, ప్రతి పట్టణంలో గర్భిణులు, బాలింతలకు తరచూ అవగాహన సదస్సులు, ఆరోగ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తే మరింత మంచి ఫలితాలు సాధించవచ్చని సూచిస్తున్నారు.

### ఆరోగ్యవంతమైన తెలంగాణకు తల్లిపాలే పునాది...

ఆరోగ్యవంతమైన భావితరాలను తీర్చిదిద్దడంలో తల్లిపాల పాత్ర అమోఘం. ప్రభుత్వ చర్యలు, వైద్యుల మార్గదర్శకత్వం, కుటుంబ సభ్యుల సహకారం, సమాజ భాగస్వామ్యం కలిసివస్తే ప్రతి శిశువుకు తల్లిపాల హక్కు సాకారం అవుతుంది. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు ముగిసినా, “తల్లిపాలపై అవగాహన ప్రతి రోజూ కొనసాగాలి” అనే సందేశమే ఈ ఏడాది కార్యక్రమాల ప్రధాన ఫలితంగా నిలిచింది. తల్లిపాలు కేవలం శిశువు ఆహారం మాత్రమే కాదు... ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి ప్రకృతి ప్రసాదించిన అమూల్య వరం.

సయ్యదా ఆలియా ఇస్మత్
సీనియర్ పాత్రికేయురాలు
సెల్: 8639754985

# దళితుల హక్కుల పరిరక్షణకు మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి మద్దతు

**ఎల్బీనగర్ ప్రతినిధి, ఆగస్టు 07:వన్ నేషన్ :** రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్ మండల పరిధిలోని హన్మగల్- హయత్‌నగర్ ముదిరాజ్ కాలనీలోని సర్వే నెం. 255/1 భూముల విషయంలో దళితులు, పేద ప్రజలకు న్యాయం జరగాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన కార్యక్రమంలో హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొని తన సంఘీభావాన్ని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దశాబ్దాలుగా పేదలు సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న భూములను కబ్జా చేయడం లేదా వారి హక్కులను హరించే ప్రయత్నాలను బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదన్నారు. దళితులు, బలహీన వర్గాల భూములపై అన్యాయం జరిగితే ప్రజలతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ప్రజల హక్కుల పరిరక్షణే తమ లక్ష్యమని, బాధిత కుటుంబాలకు అండగా



నిలుస్తూ వారి న్యాయపోరాటానికి పూర్తి మద్దతు అందిస్తామని మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో బీజేపీ డివిజన్ అధ్యక్షులు గంగాని శ్రీనివాస్, దళితులు బోడ శ్రీరాములు, గంగాని నగేష్, శంకరయ్య, కాటేపాక మల్లేష్, ఈశ్వర్, స్కైలాబ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# రైతన్నా మీ కోసం

**- ఎల్ నినో ప్రభావాన్ని అధిగమించే దిశగా రైతులకు సలహాలు, సూచనలు-జిల్లా వ్యవసాయ అధికారి, తిరుపతి..**



నేడు తిరుపతి జిల్లా, శ్రీకాళహస్తి డివిజన్, ఏర్పేడు మండల పరిధిలోని దుగ్గిపేరి రెవెన్యూ పరిధిలో నిర్వహించిన రైతన్నా మీకోసం కార్యక్రమంలో భాగంగా ఎల్ నినో – ప్రభావం నివారణ ప్రణాళిక కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి శ్రీ. ప్రసాద రావు గారు, డిప్యూటీ ప్రాజెక్ట్ డైరెక్టర్, శ్రీ. షణ్ముగం గారు, జిల్లా వ్యవసాయ కార్యాలయం నుండి, ాజా శ్రీ. ధనుంజయ రెడ్డి గారు శ్రీకాళహస్తి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు (రెగ్యులర్) శ్రీ. పి. రమేష్ రెడ్డి గారితో కలిసి హాజరవటం జరిగినది.

ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రాబోయే రోజులలో రైతులు ఎల్ నినో ప్రభావాన్ని ఏ విధంగా ఎదుర్కోవాలనే విషయంపై సమగ్రంగా రైతులకు తగు సలహాలు, సూచనలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా రైతులు పీ.ఎం.డీ.ఎస్. పద్ధతి ద్వారా వివిధ రకాల విత్తనాలను ఎలా ఫెలిటైజేషన్ చేసుకోవాలో ప్రత్యక్షంగా క్షేత్రస్థాయిలో రైతులకు చూపించారు. దీనిద్వారా భూమిని పచ్చదనంతో కప్పి ఉంచబడటం వలన ఎండ తీవ్రత నుండి భూతాపాన్ని కాపాడుకోవచ్చునని తెలిపారు. రైతులు కూడా కొంతవరకు ఆదాయాన్ని పొందవచ్చునని, అలాగే పశువులకు మేత కూడా పొందవచ్చునని వివరించారు.

గడిచిన మే, జూన్, జూలై మాసాలలో సాధారణ వర్షపాతం కన్నా తక్కువ వర్షపాతం నమోదు అయినదని, తీవ్ర వర్షాభావ పరిస్థితుల వలన భూగర్భ జలాలు అడుగంటిపోయి నీటి ఎద్దడి నెలకొని ఉందని , వీటితోపాటు ఎండ తీవ్రత, గాలి వేగం అధికంగా ఉండుట చేత వరి పంట పొలాలు ఎండు ముఖం పట్టాయని తెలిపారు. ప్రస్తుతం పిలక దశలో ఉన్న పంట కన్నా కోత దశలో ఉన్న పైరుకు మొదటి ప్రాధాన్యతగా సరైన నీటి తడులను అందించి పంట దిగుబడిని కాపాడుకోవాలని సూచించారు. అదేవిధంగా రాబోవు ఆగస్టు సెప్టెంబర్ నెలలలో కూడా ఆశించిన స్థాయిలో వర్ష సూచన లేవని ఇదివరకే భారత వాతావరణ శాఖ ప్రకటించిందని కావున రైతులు తక్కువ నీటిని వినియోగించుకొని, బెట్ట పరిస్థితులను తట్టుకునే ప్రత్యామ్నాయ పంటలైన కంది, జొన్న వంటి పంటలను సాగుచేసుకోవాలని రైతులకు సూచించారు.

కావున రాబోయే రబీ సీజన్ యందు రైతులు వరి పంటనే కాకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలని, సస్యరక్షణ పద్ధతుల ద్వారా మేలైన దిగుబడులను సాధించుకోవచ్చునని తద్వారా వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చునని ఈ సందర్భంగా తెలియజేశారు.

అదేవిధంగా ఈ ఖరీఫ్ సీజన్ యందు పంట సాగు చేసిన ప్రతి రైతు తప్పనిసరిగా ప్రధాన్ మంత్రి ఫసల్ భీమా యోజన కింద రైతులు కామన్ సర్వీస్ సెంటర్ నందు వరి పంటకు ఎకరాకు 160 రూపాయలు చెల్లించి భీమా చేయించుకోవాలని తెలియజేశారు. గ్రామ యూనిట్ కింద ఇన్సూరెన్స్ ఎంపిక చేయటం జరుగుతుంది కాబట్టి రైతులు ఇన్సూరెన్స్ లబ్ది పొందే అవకాశం ఉందని సూచించారు. గడువు సమీపిస్తున్నందున ఇంకా ఇన్సూరెన్స్ చేసుకొని రైతులు త్వరితగతిన అప్లై చేసుకోవాలని ఈ స్కీమ్ కు ఆగస్టు 15 వరకు గడువు ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి. సాగరిక, మండల వ్యవసాయ అధికారి ఏర్పేడు, ాజా వినీత్, రైతు సేవా కేంద్రం సిబ్బంది భరత్, తేజస్విని, ాజాబీబీ, భీమ్ రంగయ్య, వారి సిబ్బంది మరియు అధిక సంఖ్యలో రైతులు పాల్గొనడం జరిగినది.

# పాలిమర్ పరిశ్రమ దేశ తయారీ రంగానికి వెన్నెముక

(1వ పేజీ తరువాయి)

ఎమర్జింగ్ టెక్నాలజీలకు పాలనలో పెద్దపీట వేస్తున్నామన్నారు. గవ్ కనెక్ట్, ఎలక్ట్రానిక్ సర్వీసెస్ డెలివరీ(మీసేవ) సంయుక్తాధ్వర్యంలో శుక్రవారం బేగంపేటలోని ఐటీసీ కాకతీయలో నిర్వహించిన 'ఏఐ ట్రాన్స్‌ఫర్మేషన్ కాంక్లేవ్(తెలంగాణ)'ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. పౌరుల డేటా భద్రత కు పెద్దపీట వేసేలా త్వరలోనే బ్లాక్‌చెయిన్ ఆధారిత సర్టిఫికెట్ల జారీకి శ్రీకారం చుడతామన్నారు.

# వర్డ్ అండ్ డిడ్ జూనియర్ కాలేజ్‌లో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు

**ఎల్బీనగర్ ప్రతినిధి, ఆగస్టు 07 (వన్ నేషన్):** వర్డ్ అండ్ డీడ్ జూనియర్ కాలేజీలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు స్వాగతం పలుకుతూ శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వర్డ్ అండ్ డీడ్ సీఈఓ శ్రీ ఎబినేజర్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకొని క్రమశిక్షణ, కృషి,







నైతిక విలువలతో విద్యాభ్యాసంలో రాణించాలని సూచించారు. వేడుకల్లో ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులతో కలిపి సుమారు 500 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థులు నిర్వహించిన ఆటలు, పాటలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కొత్త విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ఆత్మీయ స్వాగతం పలుకుతూ కళాశాల కుటుంబంలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి సునీత వినయ్ సమర్థవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాస్టర్ శాంత కుమార్, సీనియర్ లెక్చరర్ చల్లమల్ల వెంకటరమణ రెడ్డి, వార్డెన్లు రమేష్, శిరీష, అధ్యాపక బృందం, తల్లిదండ్రులు మరియు ఇతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్ ప్రతినిధి, ఆగస్టు 07 (వన్ నేషన్):** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని అనంతవేణి నగర్ కాలనీ నందు శ్రీ భావన ఋషిదేవ చేనేత సహకారసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పార్టీ అధ్యక్షులు అరవింద్ రెడ్డి,శ్రీధర్ గౌడ్,అనిల్ చౌదరి, మనోజ్, సతీష్,బొమ్మ రఘురాం నేత,రుద్ర యాదగిరి నేత,అధ్యక్షులు రాపోలు తిరుమలేష్,ఉపాధ్యక్షులు




వనం శ్రీరంగం,ప్రధాన కార్యదర్శి సూర్యాకళ, శివకుమార్, ముత్యాలు, లింగస్వామి, రాంప్రసాద్, రమేష్, సత్తయ్య, బిక్షపతి, ప్రభాకర్,రెబ్బ సోమ నారాయణ, జెల్ల వెంకటేశం,వట్నాల రమేష్, తిరుపతయ్య,పలువురు నాయకులు,సహకార సంఘం సభ్యులు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు.

# సంకల్పాలున్నాయి.. సాధ్యం చేసి చూపిస్తా: సీఎం చంద్రబాబు

(1వ పేజీ తరువాయి)

సీఎం అన్నారు. చేనేత కార్మికుల కుటుంబాలకు ఉచిత విద్యుత్ కూడా ఇస్తున్నామన్నారు. దీని ద్వారా 62,541 చేనేత కుటుంబాలకు, 10,032 పవర్‌లూమ్ కుటుంబాలకు మేలు జరుగుతోందన్నారు. 85 వేల మంది చేనేతల కు నెలకు రూ.4,000 చొప్పున పింఛన్ అందిస్తున్నాం. స్మాల్ క్లస్టర్ డెవలప్‌మెంట్ ప్రో గ్రాం కింద రూ.10 కోట్ల వ్యయంతో 10 చేనే త క్లస్టర్లకు ఆమోదం తెలిపాం.." అని చంద్రబాబు తెలిపారు.

## బీసీలే అండ..

"టీడీపీకి బీసీలే అండ. ఈ వర్గాల సంక్షే మం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది. వారి కి రక్షణ కల్పించేందుకు ప్రత్యేక చట్టం తెస్తు న్నాం. చేపల వేట నిషేధ సమయంలో 1.34 లక్షల మత్స్యకార కుటుంబాలకు రూ.20 వే ల చొప్పున రెండేళ్లలో రూ.505 కోట్లు ఇ చ్చాం. వడ్డెరలకు మైనింగ్ లీజులు, గీత కార్మికులకు ఎక్సైజ్ షాపులు కేటాయించాం. రూ.12 లక్షల కోట్ల పెట్టుబడులు ఇప్పటికే రాష్ట్రానికి వచ్చాయి. వీటి వల్ల 12 లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి దొరకనుంది. సూర్యలంకతోపాటు 'బాపట్ల-చీరాల మధ్య మంచి బీచ్‌లు ఉన్నాయి. శనివారం వస్తే హైదరాబాద్ అంతా ఇక్కడ బీచ్‌ల వద్దే ఉంటోంది. మరో గోవా ఇక్కడే ఉంది. తీరం అందాలు చూడడానికి ప్రపంచమంతా ఇక్కడకు వస్తుంది. సంకల్పాలు చాలా ఉన్నాయి. ఇది సాధ్యమేనా? అని కొంతమంది అడుగుతారు. కచ్చితంగా సాధ్యమే. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తా. ఉచిత సిలిండర్ డబ్బులను రీయింబర్స్ చేయడం కాకుండా ఒకేసారి లబ్ధిదారుల ఖాతాల్లో వేసే ఆలోచన చేస్తున్నాం. దీనివల్ల లబ్ధిదారులకే మేలు జరుగుతుంది సంజీవనిని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తాం." అన్నారు.

## పని చేస్తే దండ.. లేదంటే దండనే

చీరాలలోని ప్రజావేదిక సభ నుంచి వివిధ విభాగాల పనితీరుపై పీపీపీ(పబ్లిక్ పాజిటివ్ పర్‌సెప్షన్) సర్వే వివరాలను సీఎం చంద్రబాబు వెల్లడించారు. బాపట్ల జిల్లా మైనింగ్ శాఖ పనితీరు 11.12 శాతం మైనస్‌లో ఉంది. దీనిపై సదరు అధికారిని సీఎం వివరణ అడిగారు. 'ఏమన్నా సిండికేట్ నడుస్తుందా.. దొంగ వ్యాపారం జరుగుతోందా.. రూ.వేల కోట్ల ప్రభుత్వ ఆదాయం వదులుకుని ఉచిత ఇసుకను అందిస్తున్నాం. ప్రజల్లో ఇంత నెగెటివ్ ఉంటే ఎలా?' అని సీఎం ప్రశ్నించారు. దీనిపై కలెక్టర్ ఎందుకు చర్య తీసుకోవడం లేదో జవాబు చెప్పాలన్నా రు. మళ్లీ నెలలో సమీక్షిస్తానని, ఇదే పరిస్థితి ఉంటే తానే నేరు గా ఇసుక రీచ్ వద్దకు వెళ్లి చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. ఈ సందేశం రాష్ట్రమంతా వెళ్లాలన్నారు. పీపీపీ సర్వేలో బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూళ్ల పనితీరు బాగోలేదని తేలింది.

# ఘనంగా నక్క రవీందర్ గౌడ్ జన్మదిన వేడుకలు



హయత్ నగర్; ఆగస్టు, 7 (వన్ నేషన్) : హయత్ నగర్ డివిజన్ పరిధిలోని లెక్చరర్ కాలనీలో తన నివాసంలో జన్మదిన వేడుకలు శుక్రవారం నాడు ఎంతో ఘనంగా జరిగాయి. జన్మదిన వేడుక సందర్భంలో నివాసం వద్ద పండుగ వాతావరణం నెలకొంది. బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో వచ్చి నక్క రవీందర్ గౌడ్ కు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నక్క రవీందర్ గౌడ్ మాట్లాడుతూ, తన జన్మదినాన్ని పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలియజేసిన వారికి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు అభిమానులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అత్తాపూర్ లోని బ్లూమింగ్ బర్డ్స్ ది స్కూల్లో బోనాల వేడుకలు




హైదరాబాద్, ఆగస్టు 7 (వన్‌నేషన్): తెలంగాణ సంస్కృతికి ప్రతీకైన బోనాల పండుగ విశిష్టతను చిన్నారులకు తెలియజేస్తూ అత్తాపూర్ లోని బ్లూమింగ్ బర్డ్స్ ది స్కూల్లో బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రకృతి యొక్క పచ్చధనం, సంరక్షణ పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమన్ని చేపట్టమని ప్రిన్సిపాల్ ఉమేష్ సింగ్ మరియు కరెస్పాండంట్ పావని ఠాకూర్ తెలిపారు. ఆషాఢ మాసపు జానపద పండుగ బోనాలు. 'బోనం' అనగా భోజనం. గ్రామ దేవతలకు (మహాకాళి, ఎల్లమ్మ తదితరులు) కృతజ్ఞతగా, భక్తిశ్రద్ధలతో మహిళలు వండిన అన్నం, పాలు, బెల్లం నైవేద్యాన్ని కుండలలో సమర్పించి, వ్యాధుల నుండి రక్షణ కోరుతూ, ఐకమత్యం చాటడమే ఈ పండుగ ముఖ్య ఉద్దేశం అని,బోనాల పండగ సందర్భంగా విద్యార్థులకు ప్రకృతిపై అవగాహనా కోసం ఇలాటి కార్యక్రమలు చేస్తున్నామని స్కూల్ యాజమాన్యం తెలిపింది. విద్యార్థుల బోనాలతో సంబరాలు జరుపుకున్నారు.కార్యక్రమంలో స్కూల్ అధ్యాపకులు ప్రియాంక, కవిత శర్మ మరియు కీర్తి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బోనమెత్తిన విద్యార్థినూలు త్రివేద,పర్ణిక ఆద్య మరియు దేవా ధనస్వి.

# ఆషాడమాసం 4వ వారము సందర్భంగా ఇంద్రకీలాద్రి శ్రీ కనక దుర్గమ్మను దర్శించుకున్న ఏపీ హెచ్ జి స్టేట్ సెక్రటరీ బాణా నాగేశ్వర్ రెడ్డి



విజయవాడ, ఆగస్టు 7 (వన్‌నేషన్): విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారిని ఆంధ్రప్రదేశ్ హిందుస్థాన్ స్కౌట్ స్టేట్ సెక్రటరీ బాణా నాగేశ్వర్ రెడ్డి దర్శించుకున్నారు. ఆషాడ మాసం 4 వ వారము సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఆలయ వేద పండితులు ఆశీర్వచనం అందించి కండువా కప్పి తీర్థప్రసాదాలు అందజేశారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆయనతోపాటు (నోయిడా ఢిల్లీ) తరుణ్ ఆచార్య, (తెలంగాణ కామారెడ్డి) మడూరి సంపత్, శ్యామ్, శ్రీకాంత్ గౌడ్, (అమరావతి) కాయగూరల శివకుమార్, (ఏలూరు) నూరు మొహమ్మద్.

# హైమాక్స్ లైట్లను ప్రారంభించిన సర్పంచ్ గర్దాస్ విక్రమ్



యాదాద్రి జిల్లా : రామన్నపేట ఆగస్టు 7, (వన్ నేషన్): రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామ సర్పంచ్ గర్దాస్ విక్రమ్,అంబేద్కర్ విగ్రహం మెయిన్ రోడ్డు వద్ద గత 10 సం రాలు గా హైమస్ట్ లైట్లు లేక పోవడం వలన గ్రామ ప్రజలు, బాట సారులు ఇబ్బంది పడుతున్న సంఘ నల ను దృష్టిలో పెట్టుకొని నూతనంగా హైమాస్ట్ లైట్లను బిగించి వాటిని ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు అంతర్రాష్ట్ర చైన్ స్నాచర్ల అరెస్ట్

## రెండు బంగారు మంగళసూత్రాలు, బైక్ స్వాధీనం







ఎల్బీనగర్ ప్రతినిధి, ఆగస్టు 07 (వన్ నేషన్): చైన్ స్నాచింగ్, వాహన చోరీ కేసుల్లో పాల్పడుతున్న ముగ్గురు అంతర్రాష్ట్ర నేరస్థులను నాగోల్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రెండు బంగారు మంగళసూత్రాలు, ఒక బజాజ్ పల్సర్ మోటార్‌సైకిల్, నేరాలకు ఉపయోగించిన ఓపో మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.

పోలీసుల వివరాల ప్రకారం.. బీహార్ రాష్ట్రంలోని సమస్తిపూర్ జిల్లాకు చెందిన అంషు కుమార్ (26), సరోజ్ కుమార్ (23), విక్రమ్ కుమార్ (23) కూలీ పనుల కోసం ఇటీవల హైదరాబాద్‌కు వచ్చి యాకుత్‌పురాలో నివాసముంటున్నారు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో చైన్ స్నాచింగ్‌లు, వాహన చోరీలకు కుట్ర పన్నారు.

ఈ క్రమంలో ఆగస్టు 3న మేడ్చల్‌లోని వెల్లమ్మతోట కాలనీ వద్ద బజాజ్ పల్సర్ బైక్‌ను చోరీ చేసి, అదే వాహనంతో ఆగస్టు 4న నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తట్టి అన్నారం, ఆర్.కే.నగర్‌లో ఓ మహిళ మెడలోని బంగారు మంగళసూత్రాన్ని లాక్కెళ్లారు. అనంతరం ఆగస్టు 6న యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం ఎల్లంబావి గ్రామంలో మరో మహిళ మెడలోని ఐదు తులాల బంగారు మంగళసూత్రాన్ని అపహరించారు.

ఆగస్టు 7న ఆనంద్‌నగర్ ఎక్స్‌రోడ్డు వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న నాగోల్ పోలీసులు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో పై నేరాలకు పాల్పడినట్లు ఒప్పుకోవడంతో కేసులను ఛేదించారు. నిందితుల వద్ద నుంచి రెండు బంగారు మంగళసూత్రాలు (మొత్తం 5 తులాలు), బజాజ్ పల్సర్ మోటార్‌సైకిల్, ఓపో మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు.

కేసును చాకచక్యంగా ఛేదించి నిందితులను అరెస్ట్ చేసిన సీసీఎస్ ఎల్.బి.నగర్ ఇన్‌స్పెక్టర్ గోవింద్, సరూర్‌నగర్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ శేఖర్, వారి సిబ్బందితో పాటు నాగోల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మహమ్మద్ మక్బూల్ జానీ, సిబ్బంది సుభాష్, సాయి, లింగస్వామి, జగన్లను ఎల్.బి.నగర్ డీసీపీ శ్రీమతి డా. అనురాధ, ఐపీఎస్ అభినందించారు.

# సంగారెడ్డి, సదాశివపేటలో దుర్గమ్మ తల్లి జాతరల్లో పాల్గొన్న జగ్గారెడ్డి

**- సదాశివపేట లోపోతరాజులతో కలిసి చిందులు వేసిన జగ్గారెడ్డి - సంగారెడ్డి లో దుర్గమ్మ తల్లి ని దర్శించుకుని పూజలు చేసిన జగ్గారెడ్డి , నిర్మల - ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆరోగ్యంతో ఉండాలని అకాక్షించిన జగ్గారెడ్డి**



సంగారెడ్డి, ఆగస్టు 07 (వన్ నేషన్): సదాశివపేట, సంగారెడ్డి పట్టణాల్లో నిర్వహించిన



దుర్గమ్మ తల్లి జాతర మహోత్సవాలలో జగ్గారెడ్డి పాల్గొన్నారు. సదాశివపేట లో అమ్మవారిని దర్శించుకుని హారతి ఇచ్చారు. అనంతరం పోతరాజు లు, భక్తులతో కలిసి జగ్గారెడ్డి స్టెతెప్పులేశారు. భారీ సంఖ్య లో జాతరకు తరలివచ్చిన ప్రజలతో ఆయన మమేకమయ్యారు. జగ్గారెడ్డి తో చేతులు కలిపేందుకు, సెల్ఫీలు తీసుకునేందుకు పోటీ పడ్డారు.

సంగారెడ్డి పాత బస్టాండ్ సమీపంలో ని దుర్గమ్మ జాతర ఉత్సవం లో జగ్గారెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. వారితో కలిసి జగ్గారెడ్డి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శివ సత్తుల రంగం ను ఆలకించారు. ఆ తర్వాత నిర్వహించిన జాతర క్రతువు ను జగ్గారెడ్డి దగ్గరుండి జరిపించారు. పోతరాజు లతో కలిసి హుషారుగా చిందులేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆషాఢమాసం సందర్భంగా ఏటా దుర్గమ్మ తల్లి జాతర ను నిర్వహించుకుని అమ్మవారికి నైవేద్యం సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది అన్నారు. ప్రజలంతా భక్తి శ్రద్ధలతో అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటార న్నారు. అమ్మవారి దయతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాక్షించారు. ఈ నెల 9 న బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు.



Printed, Published and Owned by **K.YOUVARAJ** Published at H.No.16-1-427/1, MARUTHI NILAYAM, SAIDABAD, HYDERABAD-59. Printed at ALLAZ PRINTING PRESS H.No. 22-8-147, CHATTA BAZAR, HYDERABAD- 500002, Editor: **K.YOUVARAJ**, RNI No. APTEL/2010/33523, **E-mail: onenation014@gmail.com.**